# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
29 మార్చి 2026


## ఏప్రిల్ 5న నవీన్ యాదవ్‌తో పాటు

# జిల్లా యాదవ, కురుమ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం





### మేకల మల్లి బాబు యాదవ్

**ఖమ్మం, మార్చి 28(నినాదం ):**

అఖిల భారత యాదవ మహాసభ – గొర్రెల పెంపకం దారుల సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 5వ తారీఖు ఆదివారం రోజు ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచిన యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచిన ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజాప్రతినిధులు యాదవ కురుమ సర్పంచులు ఉపసర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు బైపాస్ రోడ్డు, రామకృష్ణ ఫంక్షన్ హాల్, ఖమ్మంలో సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించబడుతుందని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, దుబాకుల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం నాడు జరిగిన పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని యాదవులను రాజకీయంగా, సామాజికంగా చైతన్య పరచాలనే ఉద్దేశంతో ఇటీవల జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికలో అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఖమ్మం జిల్లాలో గెలిచిన యాదవ కురుమ ప్రజాప్రతినిధులను సన్మానించుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్రంలో జనాభాపరంగా యాదవులు కురుమలు 18 శాతం ఉన్నప్పటికీ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు మూడు లక్షలు జనాభా ఉన్నప్పటికీ అసెంబ్లీలో గాని, నామినేటెడ్ పోస్టులలో గాని, జిల్లాస్థాయిలో గాని రాజకీయంగా ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని, ఇది కేవలం యాదవ జాతిలో ఐక్యత, మరియు సామాజిక చైతన్యం లేకపోవడమేనని, కొన్ని అభివృద్ధి చెందిన కులాలు వివిధ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ వారంతా ఐక్యంగా ఉండి రాజకీయ పదవులు అనుభవిస్తున్నారని, అలాంటి వారిని చూసి బీసీలు ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యాదవ యువకులు యాదవ హక్కుల కొరకు,ఐక్యత పై రాజకీయాలకతీతంగా, వర్గాలకతీతంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. యాదవులు కురుమలు బీసీలు ఎన్నో సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నా కూడా రాజకీయంగా ఎదగలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కురుమ సంఘాల నాయకులు, మేధావులు పాల్గొంటున్నారని కావున ఈ సన్మాన కార్యక్రమాన్ని యాదవ కురుమలు రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు, గూదే భద్రయ్య, మల్లె బోయిన శ్రీనివాస్, కనక బండి విజయలక్ష్మి చంద్రకాని గట్టయ్య చంద్రకాని రమణ, తెల్లబోయిన రమణ బట్టు కోటేశ్వరరావు, మేకల సైదులు దొంత బోయిన ఉపేందర్, బండారు ప్రభాకర్ బమ్మిడిశ్రీనివాస్,మోరి మేకల కోటయ్య మోరిమేకల నాగేశ్వరరావు, తోట అప్పారావు మేడిదల మల్లేష్, రాగం బాబురావు మల్లాది మల్లయ్య, మంద నాగేశ్వరరావు సత్తి వెంకన్న చింతల నరసింహారావు, ఇమ్మడి రామనాథం కాల్వ నరసింహారావు మేకల అశోక్, శ్రీశైలం యాదవ్, ఎర్రబోయిన నరసయ్య, వరదబోయిన నరసింహారావు, మరియు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా నారాయణ ఒలంపియాడ్ స్కూల్

# గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 28 (నినాదం)**

ఆర్మూర్ పట్టణంలోని నారాయణ ఒలంపియాడ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయని పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. ముఖ్యఅతిథిగా సీఐ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇప్పటినుంచే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఏజీఎం శివాజీ పటేల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. నారాయణ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని



జీఎం గోపాల్ రెడ్డి, డి జిఎం రమణ రెడ్డిలు ఆకాంక్షించారు. అనంతరం ఏజీఎం శివాజీ పటేల్, ప్రిన్సిపాల్ రజనీకుమారి లు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ రాకేష్ , అజీమా , కల్పనా, ఏఓ నవీన్, డిన్ సంతోష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## తీవ్ర ఎండలతో కాంట్రాక్ట్ కార్మికుల కష్టాలు

**పనివేళల్లో మార్పులు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి28(నినాదం)**

తీవ్ర ఎండల నేపథ్యంలో సింగరేణిలో పనిచేస్తున్న సివిక్ కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మిట్ట మధ్యాహ్నం వేళల్లో పనులు చేయడం వల్ల కార్మికులు అస్వస్థతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య శనివారం కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు. కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని హాస్పిటల్ ఏరియా సహా పలు పని ప్రదేశాలను సందర్శించి కార్మికుల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ కాంట్రాక్ట్ కార్మికులను మధ్యాహ్నం వేళల్లోనే పనులకు వినియోగించడం వల్ల వారు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు. కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ప్రతి సంవత్సరం అమలు చేసే విధంగా పనివేళల్లో మార్పులు చేయాలని, ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో పనులను తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు తక్షణ ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ, ఓఆరఎస్ ప్యాకెట్లను అందించాలని, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని కోరారు. కార్మికుల ప్రాణాలకు ముప్పు తలెత్తే పరిస్థితులు రాకముందే అధికారులు స్పందించాలని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం. చంద్రశేఖర్, సంజీవరావు, రమణ, అప్పారావు, లక్ష్మి, కృష్ణవేణి, పద్మ, సుశాంత్, రామకృష్ణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాద ఆధిపత్యం

# ప్రపంచ శాంతికి విఘాతం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ

**గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరతతో సామాన్య ప్రజల అవస్థలు... సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్**

**నాగర్ కర్నూల్ మార్చి 28 (నినాదం)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా పార్టీ ఆఫీస్ లక్ష్మణ చారి భవన్లో జిల్లా సమితి సమావేశం తన్నీరు నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ హాజరై మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాల దూకుడు వైఖరి వల్ల ప్రపంచం నేడు తీవ్ర అల్లకల్లోకి నెట్ట వేయబడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఇరాన్ పై జరుగుతున్న దాడులు కేవలం సైనిక సంఘర్షణ మాత్రమే కాదని ఇది ఒక ఆధిపత్య అహంకారంతో కూడిన మారణ హోమం మాని చమురు సహజ వనరుల కోసం అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్య వాద ధోరణిని ఆయన తీవ్రంగా తప్పు బట్టారు గతంలో ఇరాక్ వెనిజులా దేశాలను ఇబ్బంది పెట్టిన ఆధిపత్య వైఖరి ఇప్పుడు ఇరాన్ పై పడ్డదని ఈ వైఖరిని ప్రపంచ దేశాలు ఖండించకపోతే అది మన దాక వచ్చిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు విశ్వ గురువుగా తనంతట తానే చెప్పుకునే మన దేశ ప్రధాని ఇప్పటివరకు ఈ దాడిపై నోరు మెదపకుండా ఖండించకపోవడం మంచి పద్ధతి




కాదని మనం ఎవరితో చమురును కొనాలో అమెరికా వాళ్ళు నిర్దేశించడం ఏంటని మన దేశానికి ప్రధాని మోడియా లేక ట్రంప అనేది సృష్టించేయాలని ఆయన అన్నారు యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో సిపిఐ పార్టీగా దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ అధినేతలు దేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరత లేదని చెప్తున్నారు కానీ వాస్తవ పరిస్థితులను చూస్తే ఎక్కడ అలాంటి పరిస్థితి కనబడటం లేదని పెట్రోల్ బంకులలో పెట్రోల్ దొరకక కిలోమీటర్ల మేర లైన్లు నిలబడి ఉన్న పరిస్థితులను మనం నిత్యం చూస్తున్నామని దేశంలోని సామాన్య ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని తగినంత గ్యాస్ పెట్రోల్ డీజిల్ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్యాద వెంకటయ్య కృష్ణాజి కుతుబుద్దీన్ బండి లక్ష్మీపతి మారేడు శివశంకర్ ఖాజా మైనుద్దీన్ రవీందర్ తుమ్మల శివుడు దేశమని ఆంజనేయులు మధు గౌడ్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

**గద్వాల ప్రతినిధి మార్చి 28 (నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లాలో పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం గద్వాలలోని విశ్వేశ్వరయ్య, విశ్వభారతి పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు, తదితర వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలను పోలీస్



ఎస్కార్ట్‌తోనే కేంద్రాలకు తరలించి పరీక్ష అనంతరం జవాబు పత్రాలను స్థానిక తపాలా కార్యాలయంలో డిపాజిట్ చేయాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల్లోని కొన్ని తరగతి గదుల్లో తిరిగి విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ పరీక్షల అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**గద్వాల బ్యూరో మార్చి 28 నినాదం)**

మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో శనివారం డాక్టర్ వినయ్ "న్యూరో హాస్పిటల్" గద్వాల వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ నందిమల్ల విజయ్ కుమార్ రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల ఆరోగ్యం పట్ల డాక్టర్ వినయ్ కుమార్ ఉచితంగా సేవ చేయడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాపల కండ్ల కర్రెన్న,గ్రామ పెద్దలు జిన్ను కృష్ణారెడ్డి, నాయకులు శుద్ధ వెంకటేశ్వర రెడ్డి, కొంకల గోకారన్న, సుభాన్, శ్రీనివాస్ గౌడ్, వడ్డే గోపాల్, రాజు కుమార్, భీమన్న, పెద్ద నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొలిపాక రవీందర్

**చెన్నూర్ మార్చి 28 (నినాదం)**



మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది కొలిపాక రవీందర్ ఎన్నికయ్యారు. చెన్నూర్ బార్ అసోసియేషన్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించగా, సీనియర్ న్యాయవాదుల విస్తృత చర్చల అనంతరం 2026–27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఇందులో ఉపాధ్యక్షుడిగా రమేష్ సెగ్గెం, జనరల్ సెక్రటరీగా మహేష్ కాయిత, జాయింట్ సెక్రటరీగా వికాష్ కుమార్ కచవా, ట్రెజరర్‌గా రాజేష్ బోర్లకుంట ఎన్నికయ్యారు ఎన్నికల అధికారి సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో ఎంపికైన నూతన కార్యవర్గానికి తమ పూర్తి సహకారం అందిస్తామని బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులందరూ అధ్యక్షుడిగా ఎన్నికైన కొలిపాక రవీందర్ కు శుభాకాంక్షలు తెలిపారు...

# మోర్తాడ్ జి.పి.కి, స్వర్గ రథం అందజేసిన దాతలు



### స్వర్గ రథం అందజేసిన పాలకవర్గ సభ్యులు అభినందనలు

**ఆర్మూర్, మార్చి 28 ( నినాదం):**

బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామపంచాయతీకి,అదే గ్రామానికి చెందిన కీర్తిశేషులు భోగ లక్ష్మీబాయి – నరసింహుల జ్ఞాపకార్థం, భోగ రామదాస్ –సుశీల దంపతుల తో పాటు వారి భోగా రాంగోపాల్, వారి సోదరులు స్వర్గ రథానికి విరాళాలు అందించి స్వర్గ రతంను శనివారం రోజున మోర్తాడ్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల సమక్షంలో, మోర్తాడ్ గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మోర్తాడ్ గ్రామపంచాయతీ కి అందజేశారు. అతి పెద్ద గ్రామమైన మోర్తాడ్ గ్రామంలో స్వర్గ రతం లేక అన్ని వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని భోగారాందాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి స్వర్గ రతమును జి.పి.కి అందజేశారు. ఈ సందర్భంగా మోర్తాడ్ గ్రామ సర్పంచ్ భోగ నిత్యానంద్, ఉప సర్పంచ్ సామ శ్రీనివాస్, వార్డు సభ్యులు మాట్లాడుతూ, గ్రామంలో స్వర్గ రథం లేక గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల ఇబ్బందులను తొలగించి స్వర్గ రథం దాతలైన భోగ రామదాసు దంపతులకు,వారి కుటుంబ సభ్యులకు మోర్తాడ్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్వర్గ రథం జి.పి. కి, అందించిన నేపథ్యంలో గ్రామస్తులు స్వర్గ రథంను ఉపయోగించుకోవాలని మోర్తాడ్ పాలకవర్గ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.ఓ.శ్రీధర్, కార్యదర్శి సైపుద్దిన్, జి.పి. అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు నిర్వహించాలని టీజీబీకేఎస్ నిరసన

**నల్ల బ్యాడ్జీలతో కార్మికుల ఆందోళన.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి**

**టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి28(నినాదం)**

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీజీబీకేఎస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలో విస్తృత నిరసన కార్యక్రమం చేపట్టారు. వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య నాయకత్వంలో, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ పాల్గొని గనులు, వివిధ డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. అనంతరం గని మేనేజర్లు, డిపార్ట్మెంట్ హెడ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పలు కీలక సమస్యలను ప్రస్తావిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జూలై, నవంబర్ నెలల్లో అర్హత ఉన్నప్పటికీ 'అన్‌ఫిట'గా ప్రకటించని కార్మికులకు వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని కోరారు. ఏడాది కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న రెండువేల మందికి పైగా కార్మికులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. విజిలెన్స్‌లో ఉన్న మారుపేరుల సమస్యను వెంటనే పరిష్కరించాలని, అలాగే





ఎన్నికల సమయంలో ఏఐటియూసి, ఐఎన్‌టియూసి కార్మిక సంఘాలు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను విరమించాలని, కార్మికుల ప్రయోజనాలను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని హెచ్చరించారు. అదేవిధంగా వీకే కోల్ మైన్‌లో సింగరేణి యంత్రాలు, ఉద్యోగులతోనే బొగ్గు తవ్వకాలు చేపట్టాలని, కొత్తగూడెం ఏరియాలో సర్ప్లస్‌లో ఉన్న ఖాళీలను పీవీకే అండర్‌గ్రౌండ్ కార్మికులతో పారదర్శకంగా, ఎటువంటి పైరవీలు లేకుండా భర్తీ చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బోరింగ్ శంకర్, గిన్నారపు మహేందర్, నేమిళ్ల వెంకటేశ్వర్లు, రాజ కుమార్, కృష్ణయ్య, వెంకట్, విజయ్ కుమార్, జిమ్మిడి అనుదీప్, రాజేశ్వరరావు, బాలాజీ, గడప రాజేష్, అన్వర్ పాషా, సుధాకర్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్వహణ వేడుకలకు

# కుల సంఘాల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి మార్చి 28 (నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లాలో డా.బాబు జగ్జీవన్ రామ్,డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణకు కుల సంఘాలను సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నుషిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ్ గద్వాల జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అందించిన సూచనల మేరకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం డా. బాబు జగ్జీవన్ రామ్ (05.04.2026) మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ (14.04.2026) గారి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి నిర్ణయం తీసుకోబడిందని తెలిపారు.ఇట్టి వేడుకలను సజావుగా నిర్వహించడానికి,జిల్లా పరిధిలోని వివిధ కుల సంఘాల నాయకుల సమావేశం 30.03.2026, మధ్యాహ్నం 3.00 గంటలకు, జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా జిల్లానందు గల అన్ని కుల సంఘాల ప్రతినిధులు తప్పక హాజరై,వేడుకలు ఘనంగా జరగడానికి కమిటీ ఏర్పాటు చేయడం,తగిన సలహాలు, సూచనలు అందించడం అవసరం అని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలియజేశారు.

ఆదివారం, తెలంగాణ
29 మార్చి 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## ఉద్యమకారులు ఐక్యంగా ముందుకు రావాలి

### రాష్ట్రస్థాయి సమావేశానికి ఆహ్వానం

### నల్లబెల్లిలో రేపు ప్రెస్ మీట్



**నల్లబెల్లి, మార్చి 28 (నినాదం):** తెలంగాణ ఉద్యమ లక్ష్యాల సాధనకు ఉద్యమకారులు ఐక్యంగా ముందుకు సాగాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నల్లబెల్లి మండల అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. రాబోయే రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయడానికి మండలంలోని ప్రతి ఉద్యమకారి చురుకుగా పాల్గొనాలని కోరారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్ల వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కౌడగాని రాజీరు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్, ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు నల్లబెల్లి మండలానికి రానున్నారు. ఏప్రిల్ 12న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సమావేశానికి ఆహ్వానం అందించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రేపు అనగా ఆదివారం:ఉదయం 10 గంటలకు నాయకులు మండల కేంద్రానికి చేరుకుని, అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 11 గంటలకు ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈసమావేశంలో రాష్ట్రస్థాయి కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు, కార్యాచరణ ప్రణాళికనువెల్లడించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు తమ హక్కుల సాధనలో మరింత చురుకుగా వ్యవహరించాలని, ఈ సమావేశం ద్వారా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే అవకాశం కలుగుతుందని భాస్కర్ అన్నారు. ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టుకోవడానికి ఐక్యత అత్యంత అవసరమని స్పష్టం చేశారు. నల్లబెల్లిమండలంలోని అన్ని గ్రామాల ఉద్యమకారులు, కమిటీ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు

### ముచ్చింపుల తండలో పశువైద్య శిబిరం

### రైతులకు అవగాహన, 70 పశువులకు టీకాలు



**నల్లబెల్లి, మార్చి 28 (నినాదం):** పశుసంపదను రక్షించడమే లక్ష్యంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని ముచ్చింపుల తండ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మచ్చిక రవి, ఉప సర్పంచ్ గుగులోత్ శోభన్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిబిరంలో 70 పశువులకు గాలి కుంటు (ఫుట్ అండ్ మౌత్) వ్యాధి నిరోధక టీకాలను వేశారు. పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చేపడుతున్న జాతీయ గాలి కుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరం నిర్వహించబడింది. మండల పశువైద్యాధికారి డాక్టర్ వేణు మాట్లాడుతూ, గాలి కుంటు వ్యాధి పశువులకు సోకితే అవి అధిక జ్వరంతో బాధపడటంతో పాటు నోటిలో, కాళ్లలో పుండ్లు ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని తెలిపారు. ఈ వ్యాధి కారణంగా పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడం, పని సామర్థ్యం పడిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. చిన్న వయస్సు పశువుల్లో మరణించే ప్రమాదం కూడా ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చని, ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న శిబిరాలను రైతులు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మచ్చిక రవి మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి రైతు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులను వ్యాధుల నుంచి రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ గుగులోత్ శోభన్ కూడా మాట్లాడుతూ, పశుసంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమని, దాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కరుణాకర్, నరసింహ, వంశీతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి నిరంతర విద్యుత్ లక్ష్యం

### మూడు చెక్కలపల్లిలో నూతన

### విద్యుత్ స్తంభాల ఏర్పాటు ప్రారంభం



**నల్లబెల్లి, మార్చి 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ మూడు చెక్కలపల్లి గ్రామంలో విద్యుత్ సౌకర్యాల విస్తరణకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో పాత విద్యుత్ వ్యవస్థను ఆధునీకరించేందుకు నూతన కరెంట్ పోల్స్ ఏర్పాటు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సపవాట్ కవిత దేవు నాయక్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. పాతబడిన విద్యుత్ స్తంభాల వల్ల తరచూ ఎదురవుతున్న అంతరాయాలనునివారించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సమర్థవంతంగా విద్యుత్ చేరేలా కొత్త పోల్స్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలో వెలుగులు నింపాలని సంకల్పించామని ఆమె చెప్పారు. విద్యుత్ సరఫరా మెరుగుపడితే గ్రామస్తుల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని, చిన్న వ్యాపారాలు, గృహ అవసరాలు సులభంగా సాగుతాయని వివరించారు. గ్రామాభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో మరిన్ని మౌలిక వసతుల పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పబ్బోజు నరసింహచారి, బొమ్మిడి వెంకన్న, కంభంపాటి కరుణాకర్ రెడ్డి, మదార్, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యుత్ కాంట్రాక్టర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ఫలితాలలో విద్యార్థుల సత్తా..



**మహాముత్తారం, మార్చి 28(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న కట్ల శిశ్వాంత్ ఆరవ తరగతి ప్రవేశాల కొరకు రాసిన ఫలితాలలో ఆంధ్రప్రదేశ్ లోని సైనిక్ స్కూల్లో సీటు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందనడానికి నిదర్శనమే ఈ సైనిక పాఠశాలలో సీటు రావడమన్నారు. ఈ సందర్భంగా కట్ల శిశ్వంత్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఈ సందర్భంగా కోరారు.

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలు ఆడొద్దు

### బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి

### కలెక్టర్‌కు వినతి



**నల్లబెల్లి, మార్చి 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులవిద్యాభవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన బెస్ట్ అవైలబుల్ స్కీమ్(బి ఏ ఎస్) ప్రవేశాల నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద రిజిస్టర్డ్ పోస్టు ద్వారా విజ్ఞాపన పత్రం పంపించారు. ఈ సందర్భంగా విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి పట్టు సాంబయ్య మాట్లాడుతూ, ఎస్సీ అభివృద్ధి శాఖ, ఐటీడీఏ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ పథకం పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. 1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు డే స్కాలర్స్‌గా, 5వ తరగతి నుంచి రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించే ఈ పథకానికి ప్రతి సంవత్సరం సమయానికి నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నోటిఫికేషన్ ఆలస్యం కావడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు పొందడానికి మండల తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించాల్సి ఉండటం, ఈ ప్రక్రియకు సమయం పట్టడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ముందుగానే నోటిఫికేషన్ విడుదల చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే విద్యా క్యాలెండర్‌కు అనుగుణంగా ప్రవేశాల ప్రక్రియను ప్రారంభిస్తేనే నిరుపేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని, లేకపోతే విద్యా అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాబట్టి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి, పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్‌ను హృదయపూర్వకంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పరికిరత్నం, కొత్తగట్టు ప్రభాకర్, ఎస్పీఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్ల కల సాకారం వైపు ప్రభుత్వం దృఢ సంకల్పం

- మేడపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ
- లబ్ధిదారుల్లో ఆనందం



**నల్లబెల్లి, మార్చి 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నిజం చేయడం ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని నర్సంపేట శాసనసభ్యులు గౌరవనీయులు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. ఆయన సూచనల మేరకు మండలంలోని మేడపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియలో భాగంగా ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బాదావత్ జ్యోతి-మైసా, నడిగొట్టు వసంత-సూరయ్య కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఇండ్ల మంజూరు చేయగా, సంబంధిత ప్రొసీడింగ్ పత్రాలను మేడపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగర వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఉల్లెంగుల అనిల్ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమాన్నిసంప్రదాయబద్ధంగా ఇండ్ల స్థలాల వద్ద ముగ్గు వేసి ప్రారంభించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదల గృహావసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా దశలవారీగా చర్యలు చేపడుతున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని వివరించారు. గృహ నిర్మాణం ద్వారా సామాజిక భద్రతతో పాటు ఆర్థిక స్థిరత్వం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న తమ సొంతింటి కల నెరవేరబోతుండటంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాలోతు మోహన్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మంద చింటూ, సీనియర్ నాయకులు కాడబోయిన సదానందం, ఆవుల ఐలయ్య, ఇట్టబోయిన రాజాలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రగూడెంలో సంప్రదాయాల సాక్షిగా పంచెకట్టు వేడుక

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వాదం
- గ్రామంలో పండుగ వాతావరణం



**నల్లబెల్లి, మార్చి 28 (నినాదం):** సంప్రదాయాలు, ఆచారాలకు నిలయంగా పేరుగాంచిన నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలో పంచెకట్టు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొరాల ప్రతాప్ రెడ్డి కుటుంబంలో జరిగిన ఈ శుభకార్యానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై బాలుడిని ఆశీర్వదించారు. మొరాల ప్రతాప్ రెడ్డి కుమార్తె చెలమల్ల సుష్మిత తన కుమారుడు చెలమల్ల సృజన్ రెడ్డి పంచెకట్టు (ధోతి కట్టుట) కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. చిన్నారికి పెద్దలు పంచె కట్టించి ఆశీర్వదించడంతో ఆ వేడుకకు ప్రత్యేక శోభ చేకూరింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మన సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పంచెకట్టు వంటి కార్యక్రమాలు పిల్లల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకలు తరతరాలకు అందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. భానోత్ సారంగపాణి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటి లింగ చారి, పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, గ్రామ సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీటీసీ నూటెంకి సూరయ్య, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనావత్ దేవా, ఉప సర్పంచ్ ఈర్ల నాగరాజు, తౌటి రెడ్డి రాజిరెడ్డి, ఇంగిలి రవి, ఉడుత సదానందం, భూక్యా భీముడు, గంగారపు వినయ్, టెంకురాల రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొని బాలుడికి ఆశీర్వాదాలు అందించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, పెద్ద ఎత్తున గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుక గ్రామ ఐక్యతను, సాంప్రదాయ బాంధవ్యాలను బలోపేతం చేసింది.

## పెరిగిన ధరలకు అనుగుణంగా బీడీ కూలి రేట్లు పెంచాలి

- బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి




**అమరచింత, మార్చి 28 (నినాదం):** వెయ్యి బీడీ లకు 400.రూపాయలకు పెంచాలని బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీణ మహామూద్ బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యాలను డిమాండ్ చేశారు శనివారం చిన్న చింత కుంటమండలకేంద్రం లో బీడీ వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఆర్.ఎన్.రమేష్ అధ్యక్షతన శనివారం జరిగిన బీడీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం కు ముఖ్య వక్త గా హాజరైన అయన మాట్లాడుతూ 2024ఏప్రిల్ లో జరిగిన బీడీ కార్మికుల వేతన ఒప్పందశీ 2026 మార్చి తో ముగుస్తున్నందున. కొత్త వేతనఒప్పందశీ జరుగాల్సి ఉన్నందున వెయ్యి బీడీలకు కనీసం 400ఇవ్వాలని డీమాండ్ చేశారు. గతం లో వెయ్యి బీడీలకు 230యిచ్చే వారని ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని కోరారు. అలాగే ప్రతి బీడీ కార్మికులకు పిఎఫ్ అమలు చేయాలనీ కేవలం కార్మికుడి వాటా నే పీఎఫ్ ఖాతా లో జమచేస్తున్నారని కానీ యాజమాన్యం వాటను జమ చేయడం లేదని విమర్శించారు. కనుక కార్మికుడి వాటతో పాటు యాజమాన్యం వాటాను తప్పక జమ అయ్యే విదంగా లేబర్ అధికారులు చర్య లు తీసుకోవాలని సూచించారు. బీడీ కార్మికులు చని పొతే యిచ్చే గ్రాట్యుటీ 1500నుంచి 5000వరకు పెంచాలని డీమాండ్ చేశారు ప్రావిడెంట్ ఫండ్ డబ్బులు లబ్ధిదారులకు అందకుండా అనేక సమస్యలుఉన్నాయని పిఎఫ్క్లెయిమ్స్ చేసే సందర్భం లో ఆధార్ కార్డు అకౌంట్ లో పేర్లలో తప్పులు దొర్లటం తో క్లెయిమ్ అమౌంట్ లు కార్మికులకు అందడం లేదని కావున కావున బీడీ యాజమాన్యలు లేబర్ అధికారులే తప్పోప్పు లను సరిచేసి పి ఎఫ్ క్లెయిమ్స్ క్లియార్ చేయాలనీ డీమాండ్ చేశారు అనంతరం ప్రదర్శన నిర్వహించడం జరిగింది. తరువాత చింతకుంట లోని బీడీ యాజమాన్యం లకు కూలి పెంపు రాఖీ గ్రాట్యుటీ ఆకు జరిమానల ఎత్తివేత తదితరసమస్యలు పరిష్కరించాలని డీమాండ్ నోటీసు లను అంద జేశారు. ఈ కార్యక్రమం లో బీడీ వర్కర్స్ యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్. వనపర్తి జిల్లా కార్యదర్శి యస్. రాజు. వనపర్తి జిల్లా కోశాధికారి ఎ. బుచ్చన్న. స తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్. అజయ్. సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి మండ్ల రాజు. కోశాధికారి బొబ్బిల్లి నిక్షన్ కె. సుజ్ఞానం నర్సింహా. సుధాకర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి మండలం గూడాడీపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి చెందాడు. ఈ ప్రమాదంలో నేరేడుపల్లి గ్రామానికి చెందిన వేల్పుల రాజమౌళి అక్కడికక్కడే మృతి చెందాడు, భూపాలపల్లి నుండి గొర్ల వేడువైపు తన బైక్ పై వస్తుండగా గుడాడుపల్లి శివారులో ఎదురుగా వస్తున్న ఎడ్ల బండిని గుర్తించక బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో అతడు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు..మృతుడు జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఎం ఎన్ ఓ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పశువుల డాక్టర్ నిర్లక్ష్యం వల్ల నిండు సూడి గేదె మృతి



**పాలేరు మార్చి 28( నినాదం):** నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఓ నిర్పేద వ్యక్తి రెండు లక్షలు పెట్టి రెండు నెలల క్రితం ఓ పాడి గేదెను కొనుగోలు చేశాడు. చూడితో ఉన్న గేదె గడ్డి మేయకపోవడంతో రాజేశ్వరపురం పశుల డాక్టర్ ను సంప్రదించటానికి వెళ్ళగా డాక్టర్ అందుబాటులో లేకపోవడం,వలన ఫోన్ చేసినా వేరే కార్యక్రమంలో ఉన్నా' అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఇంటి వద్దే ఉండిపోయాడు. అనంతరం ఎన్నిసార్లు ఫోన్ చేసినా వైద్యుడు స్పందించలేదు. తన కింద స్థాయి సిబ్బంది చెందిన వైద్యుడిని పంపించారు. అతనికి వచ్చి రాని వైద్యంతో గేదె మృతి చెందింది. దీంతో రైతు కన్నీరు మున్నీరయ్యాడు. సకాలంలో వైద్యం అందితే తన గేదె చనిపోయి ఉండేది కాదని, గేదె మృతితో తన ఉపాధి కోలోపయానని విలపించాడు.

## చెరువు మాదారంలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం..!





**పాలేరు మార్చి 28( నినాదం):** ప్రాథమిక ఆరోగ్యకేంద్రం చెరువు మాదారం నందు వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగముగా ఈరోజు చెరువు మాదారం నందు గ్రామ సర్పంచ్ అమరగాని ఎల్లయ్య అధ్యక్షతన ఈ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరమును గౌరవ సర్పంచ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగినది. ఈ వైద్య శిబిరం నందు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ జనరల్ మెడిసిన్, డాక్టర్ సూర్య శారద స్త్రీ ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ పాషా,పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్.పావని నేత్ర వైద్య నిపుణులు, డాక్టర్ ఎస్ టి,రాణి దంత వైద్య నిపుణులు, డాక్టర్ రుష్మిత,ఎముకల వైద్య నిపుణులు,అందరూ పాల్గొని వైద్య శిబిరం విజయవంతం చేయడం జరిగినది. శనివారం రోజు మొత్తం 259 మందిని పరీక్షించి 8 మందిని మెరుగైన వైద్యనిమిత్తం ఖమ్మం ఏరియా హాస్పిటల్ కు పంపించడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎర్రయ్య ఎమ్మార్వో మరియు గ్రామ సెక్రెటరీ భాషా,స్థానిక వైద్యాధికారులు డాక్టర్. ఎండీ. సన, డాక్టర్ ఎన్ నాగమణి, డాక్టర్. బి.మాధవి, సి హెచ్ ఓ, పి. శాంతి రాణి, హెచ్ ఈ ఓ, వీరన్న చంద్రశేఖర్, నర్సింగ్ ఆఫీసర్ మార్తమ్మ, ఫార్మసిస్ట్ జోష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ నర్సింగ్ ఆఫీసర్స్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## వడదెబ్బకు గురైన ఉపాధి కూలీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వేసవి కాలం ప్రారంభమైన క్రమంలో ఎండ తీవ్రత పెరిగి వడదెబ్బ తాకిడికి గురవుతున్నారు. గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి మహిళా కూలి వడదెబ్బబారిన పడి తీవ్ర అస్వస్థతకు గురైంది. గ్రామశివారులోని కొత్తకుంట వద్ద ఉపాధి పనులు జరుగుతున్న క్రమంలో మిరియాల రాధమ్మ అనే మహిళా కూలీ ఒక్కసారిగా అస్వస్థతకు గురై స్పృహ కోల్పోయింది. వెంటనే గమనించిన తోటి కూలీలు అమెను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే ఉపాధి హామీ పనుల్లో పనిబారం ఎక్కువ కావడంతోనే కూలీలు అస్వస్థతకు గురవుతున్నారని, అలాగే పని ప్రాంతంలో సిగ్నల్స్ సరిగ్గా అందక కూలీలు ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

# నినాదం

ఆదివారం 29 మార్చి 2026

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

శాసనసభ్యులు కాలే యాదయ్య

దామరగిద్ద వార్డ్‌లో ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**చేవెళ్ల, మార్చి 28( నినాదం):** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని శాసనసభ్యులు కాలే యాదయ్య మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి శైలజ ఆగిరెడ్డి, అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శనివారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధి దామరగిద్ద వార్డ్ లోనీ నిర్వహిస్తున్న 7వ జిల్లా స్థాయి ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ 2026 ను చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య,చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి,15 వ వార్డ్ కౌన్సిలర్ శైలజ ఆగి రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలనీ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను పెంపొందించుకోవాలని తెలిపారు. ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని కాలే యాదయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాము గౌడ్,కౌన్సిలర్స్ తాళ్లపల్లి నర్సింలు,మద్దెల శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దయాకర్, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా, శంకర్, మాజీ ఉపసర్పంచ్ మాల వెంకటయ్య, డిసిసి ఉపాధ్యక్షులు బందారి ఆగి రెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి,సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,ప్రభు గుప్తా, మాచన్ పల్లి రాంచంద్రయ్య,దొడ్డి అంజయ్య, దొడ్డి సత్తయ్య, దొడ్డి మల్లేష్,మంగలి అంజయ్య, బోడ అంజయ్య, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏప్రిల్ 19న పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి



**నల్లగొండ ప్రతినిధి మార్చి 28 (నినాదం):** మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా నిర్వహించనున్న కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 19న నల్గొండ లో జరిగే పూలే--అంబేద్కర్ జన జాతరను విజయవంతం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం ఎంవీన్ ట్రస్ట్ భవనంలో జరిగిన సన్నాహక సమావేశం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రముఖ అడ్వకేట్ దర్శనం నరసింహ, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నేలపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ సమాజంలో కుల వివక్షత ఇంకా కొనసాగుతుండటం బాధాకరమని పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశం అభివృద్ధి చెందినప్పటికీ, కులం--మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టడం ఆందోళనకరమన్నారుకుల వివక్షకు వ్యతిరేకంగా సామాజిక భద్రత కోసం పూలే--అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ సన్నాహకా సమావేశంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారీ ఐలయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు బండ శ్రీశైలం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అద్దంకి రవీందర్ రేఖల సైదులు ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ సిఐటియు జిల్లా కార్యదర్శి మహమ్మద్ సలీం గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగోని సీతారాములు ఎం వి ఎన్ ట్రస్టు భవన్ కన్వీనర్ పుచ్చకాయల నర్సిరెడ్డి దోరేపల్లి మల్లయ్య బొంగరాల వెంకన్న నల్ల రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగుల హామీలు నెరవేర్చాలి..

ఏఐవైఎఫ్ డిమాండ్

పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి...!



**పాలేరు మార్చి 28( నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రము లోని కర్నాటి కృష్ణయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏటా 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని, నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం నిరుద్యోగ యువతను వంచించడమేనని మండిపడ్డారు. నిరుద్యోగ యువత ఎంతో కాలంగా వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న 'జాబ్ క్యాలెండర్'ను ఎందుకు విడుదల చేయడం లేదో ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ తాత్సారం వల్ల వేలాది మంది యువకులు వయోపరిమితి దాటి ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజీవ్ యువ వికాసం' పథకం కేవలం కాగితాలకే పరిమితమైందని ఆయన ఎద్దేవా చేశారు. యూత్ డిక్లరేషన్‌లో ప్రకటించిన రూ.5 లక్షల వడ్డీ లేని రుణాలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, ఉచిత శిక్షణ వంటి హామీలు నేటికీ అమలుకు నోచుకో లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్ ఉన్నారు.

## స్వామి వారి అనుగ్రహంతో అందరు చల్లంగా ఉండాలి

యంగంపల్లి సర్పంచ్ యాదగిరి రెడ్డి



**కల్వకుర్తి, మార్చి 28 (నినాదం) :** శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ చల్లగా ఉండాలని యంగంపల్లి సర్పంచ్ యాదగిరిరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చల గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాంలో యంగంపల్లి సర్పంచ్ యాదగిరి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా అలవడుతుందని గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో తిలకిస్తూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో స్వామివారి ఆశీస్సులతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్చాల మాజీ ఉప్ప సర్పంచ్ వెంకట్ రెడ్డి, చీమర్ల వెంకటేష్( జగన్),మాడెం శ్రీను,కేతమల్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక వివాదంపై క్షేత్రస్థాయి పరిశీలన

ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభియాన్ మాళవీయ



**ఆర్మూర్, మార్చి28 (నినాదం):** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో గురువారం రోజున ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభియాన్ మాళవీయ పర్యటించారు. మండలంలోని పచ్చల నడుకుడ, జన్కంపేట్ గ్రామాలకు సంబంధించి గత కొంతకాలంగా కొనసాగుతున్న ఇసుక వివాదంపై ఆయన ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే: పచ్చల నడుకుడ, జన్కంపేట్ గ్రామాల మధ్య ఇసుక రీచ్‌లు లేదా తవ్వకాలకు సంబంధించి తలెత్తిన వివాదం అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో సబ్ కలెక్టర్ స్వయంగా రంగంలోకి దిగి వివాదాస్పద ప్రాంతాలను పరిశీలించారు. సరిహద్దుల గుర్తింపు ఇసుక నిల్వలపై ఆరా తీశారు.ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ వెంట డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, వేల్పూర్ తహసీల్దార్, ఇతర రెవెన్యూ సిబ్బంది కలిసి భూమి కొలతలు, సర్వే రికార్డులను పరిశీలించి, వివాద పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని, ఎక్కడా అక్రమాలకు తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల రెవెన్యూ సిబ్బంది, సర్వే విభాగం అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## సేవే నిజమైన పూజ.. చీకట్లో ఉన్న దేవాలయానికి వెలుగులు

ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం

రూ.50 వేలతో హనుమాన్ దేవాలయంలో లైటింగ్ ఏర్పాటు

శ్రీరామ నవమి సందర్భంగా సేవా కార్యక్రమం

గ్రామస్తుల ప్రశంసలు అందుకున్న వార్డు సభ్యుడు జంగిటి మహేందర్

సర్పంచ్ చేతుల మీదుగా శాలువాతో సన్మానం



**చేవెళ్ల, మార్చి 28 (నినాదం):** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఎన్నో సంవత్సరాలుగా లైటింగ్ సౌకర్యం లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామంలోని 5వ వార్డు సభ్యుడు జంగిటి మహేందర్ గొప్ప మనసుతో స్పందించి దేవాలయానికి లైటింగ్ ఏర్పాటుకు ముందుకొచ్చారు..స్వంత ఖర్చుతో సుమారు రూ.50 వేల రూపాయలు వెచ్చించి హనుమాన్ దేవాలయంలో విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయించి దేవాలయాన్ని ప్రకాశవంతంగా మార్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యను పరిష్కరించి భక్తులకు సౌకర్యం కల్పించిన ఆయన సేవను గ్రామస్థులు అభినందిస్తున్నారు.శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని చేసిన ఈ సేవ గ్రామంలో ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగిటి మహేందర్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఆదర్శప్రాయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, పాలకవర్గం పాల్గొన్నారు.

## రాజీమార్గంలోనే కేసులు త్వరితగతిన పరిష్కారం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సామ్ కోషి





**గద్వాల బ్యూరో మార్చి 28 (నినాదం) :** కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ దోహదపడుతుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సామ్ కోషి అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గద్వాల కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో మొదటి జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సామ్ కోషి, జస్టిస్ శ్రవణ్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ సామ్ కోషి మాట్లాడుతూ మెగా లోక్ అదాలత్ ద్వారా జోగులాంబ గద్వాల జిల్లాలో 5345 కేసులు పరిష్కరించడం గర్వకారణమన్నారు. చిన్న చిన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ గొప్ప వేదిక రాజమార్గం అని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి కేసులు పరిష్కారం కాకుంటే ప్రయోజనం లేదన్నారు. మనం ప్రస్తుతం 21వ శతాబ్దంలో ఉన్నామని, ఏ కక్షిదారుడు కూడా ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాలని కోరుకునే పరిస్థితి ప్రస్తుతం ఉండకూడదన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే లోక్ అదాలత్ ద్వారా పెద్ద ఎత్తున కేసులను పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం జస్టిస్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కక్షిదారులు ప్రతి చిన్న విషయాలకు కోర్టుల వరకు రావడంతో ఆయా న్యాయస్థానాల్లో పెద్ద ఎత్తున కేసులు పెండింగ్లో ఉంటున్నాయని, ఇరుపక్షాలు రాజీమార్గంలో తమ కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. న్యాయవాదులు, లా విద్యార్థులు కూడా లీగల్ హెయిర్ సెంటర్స్, లోక్ అదాలత్ ల ద్వారా కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకునేందుకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పంచాక్షరి మాట్లాడుతూ తెలిసో తెలియకో ప్రతి మనిషి ఏదో ఒక సందర్భంలో తప్పులు చేస్తుంటారని, ప్రశాంతంగా ఆలోచిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది కాబట్టి చిన్న పాటి తగాదాలకే ప్రజలు కోర్టుల దాకా రావలసిన అవసరం లేదన్నారు. కేసులు వేయడం వలన ఒక కోర్టులో తమకు న్యాయం జరగలేదనీ ఒక కక్షిదారుడు పై కోర్టుల దాకా వెళ్తుండడంతో సమయం, డబ్బులు వృధా అవుతాయన్నారు. ఇరుపక్షాలు రాజీమార్గంలో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లు విజయవంతం కావడానికి అడ్వకేట్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసు శాఖ వారి సహకారం కీలకమైనదిగా ఆయన పేర్కొన్నారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి రవికుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో మొత్తం 7846 కేసులు అపరిష్కృతంగా ఉన్నాయని, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా పెద్ద ఎత్తున కేసులను రాజీమార్గంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం పలు కేసులకు సంబంధించి రాజీ అయిన పలువురు కక్షిదారులకు హైకోర్టు న్యాయమూర్తులు అవార్డు కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు యంత్రాంగం, బార్ అసోసియేషన్, పలువురు న్యాయవాదులు హైకోర్టు న్యాయమూర్తులను, ఇతర అతిథులను శాలువా, పుష్ప గుచ్చాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు జిల్లాకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తులను ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ పోలీస్ బెటాలియన్ వద్ద ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, బెటాలియన్ కమాండెంట్ జయరాజు, పలువురు జిల్లా న్యాయమూర్తులు, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి లక్ష్మి, పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉదయ్ కుమార్, గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు, వివిధ జిల్లా న్యాయస్థానాల పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వినోదాచారి, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్, భవాని, రేచల్, ఇతర న్యాయవాదులు, పోలీస్ శాఖ అధికారులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు చేస్తే సహించం

డాక్టర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్

దళితులపై జరిగిన దాడి రాజ్యాంగం పై జరిగిన దాడే

దళితులపై జరుగుతున్న దాడులను మందకృష్ణ మాదిగ ఖండన

దళితుల ఆత్మగౌరవ నిరసన షాబాద్ ర్యాలీకి మందకృష్ణ రాక



**చేవెళ్ళ మర్చి 28( నినాదం) :** షాబాద్ లో దళిత జర్నలిస్టుల మీద వరుసదాడుల నేపత్యంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం (ఎంజేఎఫ్ )నియోజకవర్గం కన్వీనర్ మహేష్ ఆశిగారి మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శంకర్ రావుమాదిగ , ఎమ్మార్పిఎస్జి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగళ్ల ప్రవీణ్ మాదిగ జర్నలిస్టు శేఖర్ శివగళ్ల మాదిగ , ఆధ్వర్యంలో పద్మశ్రీ గ్రహిత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ను శనివారం నగరంలోని ఆయన నివాసంలో మందక్రిష్ణ మాదిగను కలిశారు. అనంతరం రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నియోజకవర్గం షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై, దళితులపై జరుగుతున్న వరుస దాడులపై మందకృష్ణ మాదిగ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... ఇటీవల రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దళిత జర్నలిస్టులపై, దళితులపై జరిగిన దాడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిని రాజ్యాంగం పై జరిగిన దాడిగానే చూస్తామని డాక్టర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. దళిత జర్నలిస్టులపై దాడి జరిపిన వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వ్యక్తులపై నేటికీ కేసు నమోదు చేసి రిమాండ్ చేయకపోవడం దళితులను అవమానించడమేనని మండిపడ్డారు. ఎంజేఎఫ్ నేతృత్వంలో త్వరలో షాబాద్ లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో దళితులు ఆత్మగౌరవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ శేఖర్ శివగల్ల మాదిగ, తాళ్లపల్లి మల్లేష్ మాదిగ, అడ్వకేట్ ప్రభాకర్, షాబాద్ మండల బిజెపి యువ నాయకుడు విక్రమ్ రెడ్డి, ఎం జె ఎఫ్ శంకర్పల్లి మండలం కన్వీనర్ సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బందికి అత్యవసర శిక్షణ పూర్తి





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి28(నినాదం) :** కొత్తగూడెం లోని యస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్‌లో సెక్యూరిటీ సిబ్బందికి నిర్వహించిన ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. మార్చి 23 నుండి ప్రారంభమైన ఈ వారం రోజుల శిక్షణలో మొత్తం 28 మంది సిబ్బంది పాల్గొన్నారు. 41వ బ్యాచ్‌కు సంబంధించిన ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఏరియా సెక్యూరిటీ అధికారి, ట్రైనింగ్ అధికారి ఎం.డి. జాకీర్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన ఎంతో ముఖ్యమని, ఫస్ట్ ఎయిడ్, అగ్నిమాపకంపై పూర్తి అవగాహన ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి అవసరమని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా సిబ్బంది పనితీరు మెరుగుపడటమే కాకుండా, ప్రమాద సమయాల్లో ప్రాణాలను రక్షించే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. శిక్షణలో భాగంగా మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్‌ల నుంచి నిపుణులను ఆహ్వానించి ప్రాక్టికల్, థియరీ పద్ధతుల్లో శిక్షణ అందించారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణాలు, ఆస్తులను కాపాడే బాధ్యత సెక్యూరిటీ సిబ్బందిపై ఉందని ఆయన సూచించారు. క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయానికి సిబ్బంది నిత్యావసర సరుకులు అందజేశారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కె. నాగరాజు, సి.హెచ్. మహేష్‌లకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ డి. నారాయణ రెడ్డి వందన సమర్పణ చేశారు.

